# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 122 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 22వ జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 122 22-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-





**తండ్రికి తగ్గ తనయుడివి..**
**లోకేష్‌కు ప్రధాని ప్రశంసలు..**

- మిగతా 2 లో..



# జనసంద్రంగా.. యోగాంధ్ర



సముద్ర అలల హోరు ఒకవైపు.. విద్యార్థుల కేరింతల జోరు మరోవైపు... వెరసి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక విశాఖపట్నంలో విజయవంతంగా జరిగింది. సముద్ర తీరం జనసంద్రంగా మారింది. ఈ అద్భుత ఘట్టానికి విశాఖ నగరం వేదికగా నిలిచింది. ఈ మహా యజ్ఞానికి రెండు గిన్నీస్ రికార్డులు దక్కించుకుని ఆంధ్రప్రదేశ్ సరికొత్త చరిత్ర సృష్టించింది.









## ప్రపంచ శాంతికి యోగ దిక్సూచి

### ప్రధాని మోడీ

**విశాఖపట్నం జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విశాఖపట్నం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా విశాఖ నగరంలో ఆర్కే బీచ్ వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , పలువురు మంత్రులతో పాటు లక్షలాదిమంది కూడా హాజరై యోగాసనాలు వేశారు ఈ సందర్భంగా ప్రధాన మోడీ మాట్లాడుతూ ఈ యోగా దినోత్సవం 'మానవాళి కోసం యోగా 2.0' కు నాంది పలకాలని, దీని ద్వారా అంతర్గత శాంతి ప్రపంచ విధానంగా మారాలని అంతర్జాతీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. .యోగ అనేది ప్రపంచాన్ని కలుపుతుంది.. 175 దేశాలలో యోగా చేయడం సాధారణ విషయం కాదు అంటూ తెలిపారు. ఇదంతా కూడా మనతోనే సాధ్యమైందని వెల్లడించారు. నేవీకి చెందిన నౌకలలో కూడా యోగాసనాలు వేస్తూ ఉన్నారు. యోగాంధ్రను నిర్వహించిన చంద్రబాబు, పవన్, లోకేష్ లకు అభినందనలు అంటూ తెలిపారు.అందరి క్షేమమే

- మిగతా 2లో..





## విశాఖ సాగర తీరంలో చారిత్రాత్మక ఘట్టం

### యోగాలో రెండు గిన్నిస్ రికార్డులు





**విశాఖపట్నం జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర–2025 కార్యక్రమం రికార్డు సృష్టించింది. విశాఖ వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం రెండు గిన్నిస్ రికార్డులను సాధించింది. ఒకే వేదిక వద్ద మూడు లక్షల మందికిపైగా యోగా చేయడం, 22,122 మంది గిరిజన విద్యార్థులు 108 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు చేయడంతో రికార్డులు సొంతం చేసుకుంది. విశాఖ నగరంలోని రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు లక్షల మంది ఒకే మార్గంలో యోగాసనాలు వేసి రికార్డు సృష్టించారు. గిన్నిస్ రికార్డు ధ్రువపత్రాలను మంత్రులు లోకేశ్, సత్యకుమార్‌కు నిర్వాహకులు అందజేశారు. గతంలో సూరత్‌లో నిర్వహించిన యోగా రికార్డును (1.47 లక్షల మంది) ఇది అధిగమించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంతర్జాతీయ యోగా కార్యక్రమం విశాఖ సాగర తీరాన

- మిగతా 2లో..

## శారీరక- మానసిక ఆరోగ్యానికి.. మార్గం యోగా..

- ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో యోగాకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు
- ఒలంపిక్, కామన్ వెల్త్ క్రీడల్లో యోగాను ప్రవేశపెట్టేలా ప్రధాని చొరవ చూపాలి
- 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేపట్టి గిన్నిస్ రికార్డు సృష్టించారు
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రధాని విశాఖలో జరుపుకోవడం ఏపీకి దక్కిన గౌరవం
- ఇకపై యోగా మన జీవన విధానం కావాలి
- యోగా డే గ్రాండ్ సక్సెస్.. సత్తా చాటారు
- విశాఖలో నిర్వహించిన యోగాడేలో సీఎం చంద్రబాబు నాయుడు



**విశాఖపట్నం జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

యోగా సాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ ఆర్కే బీచ్ లో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి చంద్రబాబు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, “”దేశం, ప్రాంతం, మతం, భాషతో సంబంధం లేకుండా యోగాకు ఆమోదం లభించింది. శరీరం, మనస్సు, ఆత్మలను కలిపేందుకు యోగానే మార్గం. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుంది. ఒత్తిడిని అధిగమించవచ్చు, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు. అలాగే ఆత్మవిశ్వాసం పెంచుకోవడం.. మానసిక ప్రశాంతతకు యోగా ఉపకరిస్తుంది. యోగా హింసను తగ్గిస్తుంది. శాంతిని ప్రోత్సహిస్తుంది. ఏఐతో సహా టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో యోగా మరింత విస్తృతమైంది.” అని అన్నారు.

**ప్రధాని మోదీతోనే యోగాకు గుర్తింపు**

యోగా అంతర్జాతీయ స్థాయికి చేరడానికి ప్రధాని నరేంద్ర మోదీ కారణమని చంద్రబాబు గుర్తు చేశారు. “యోగాకు ప్రపంచవ్యాప్త ప్రాచుర్యం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రధాని మోదీ యోగాను ప్రపంచ ఆరోగ్య ఉద్యమంగా మార్చారు. మోదీ చొరవతో మన భారతదేశ సంస్కృతి అయిన యోగాను 175కు పైగా దేశాలలో, 12 లక్షల ప్రదేశాలలో, 10 కోట్ల మందికి పైగా ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొంటున్నారు.” అని చంద్రబాబు అన్నారు.

**యోగాంధ్ర - ఒక చారిత్రక విజయం**

ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని కల్పించి, విశాఖకు వచ్చి యోగా డేలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. “ప్రధాని మోదీ విజన్‌తో స్ఫూర్తి పొంది, ఏపీలో ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రచారాన్ని నిర్వహించాం. దీంట్లో భాగంగా 1.44 లక్షల మంది యోగా శిక్షకులకు శిక్షణ ఇచ్చి, 1.40 లక్షలకు పైగా ప్రాంతాల్లో 2.17 కోట్ల మందికి పైగా యోగాలో

- మిగతా 2లో..



# సంపాదకీయం

## జీవనశైలిలో యోగా భాగం కావాలి

ఆధునిక జీవనశైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారు. యోగా, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని ప్రచారం జరుగుతున్నది. నేటి బిజీ జీవితాలలో మనిషి ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఒత్తిడి. దీంతో ప్రజలు రకరకాల జబ్బుల బారిన పడుతున్నారు. వీటినుంచి విముక్తి పొందడానికి శాస్త్రీయ వైద్య విధానాలున్నాయి. మరో వైపు యోగాను ప్రత్యామ్నాయ సాంప్రదాయ వైద్యంగా ప్రచారం చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ యోగాను ఆయుష్ విభాగంలో చేర్చారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక వికాసం పొందవచ్చునని యోగా సాధకులంటున్నారు. దీంతో యోగాకు ఇటీవల విస్తృత ప్రాధాన్యం పెరిగింది. భారత్ చొరవతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుటకై 2014లో ఐక్యరాజ్య సమితి తీర్మానించింది.

ఇప్పటికి పది సంవత్సరాల యోగా డే ప్రయాణం పూర్తయిన సందర్భంగా 'ఒకే భూమి, ఒకే ఆరోగ్యం కోసం యోగా' అనే నినాదంతో ఈ యేడు నిర్వహించుకొంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమం భారతదేశంలో ప్రభుత్వ సంస్థల్లో అధికారికంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది యోగా డే రోజు ప్రధాన మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో మానవ జీవనశైలిలో (%ష్ట్రబఝఅ శ్రీఱటవర్ఎశ్రీవ%) యోగ ఏ మేరకు ప్రభావం చూపుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని కొందరు, యోగ కూడా వ్యాయామం లాంటిదనీ మరికొందరు, యోగాతో ముక్తిని పొందవచ్చని ఇంకొందరు ఎవరికి తోచినట్లు వారు ప్రచారం చేస్తున్నారు. నిజానికి యోగాను ప్రతిపాదించిన పతంజలి దాన్ని మోక్షానికి మార్గంగానే చెప్పాడు తప్ప, ఆరోగ్యాన్ని దానితో ముడి పెట్టలేదు. ఆలోచనలను స్తంభింప చేయడమే యోగా అని పతంజలి భవన.

దీనిలో సమాధి, సాధన, విభూతి, కైవల్యం అనే నాలుగు ప్రక్రియలు ఉంటాయి. యోగాకు ఇటీవల ప్రజాదరణ లభించడంతో ఇది వ్యాపార వస్తువుగా, సామాన్యులకందని విద్యగా మారిపోయింది. జనాలను ఆకర్షించడం కోసం ఆరోగ్యాన్ని, వ్యాయామాన్ని, భక్తిని కలగలిపి పలు పేర్లతో యోగాను ప్రజల ముందుకు తెచ్చి, కొందరు గురువులుగా చలామణి అవుతున్నారు. పట్టణాలలో యోగా, ధ్యాన కేంద్రాలు విపరీతంగా వెలిసాయి. మరోవైపు జిమ్, ఏరోబిక్ వంటి ఫిట్నెస్ కేంద్రాలకు కూడా డిమాండ్ పెరుగుతుంది. ఈ నేపథ్యంలో యోగాను ఒక ఆరోగ్య సైన్స్‌గా ప్రచారం చేస్తున్నారు. మరి ధనికులు, విద్యావంతులే చేసే ఈ యోగా, ధ్యానంలో శ్రమజీవుల పాత్ర ఎంత? వారి ఆరోగ్యం కోసం దేన్నీ అనుసరించాలనేది ప్రశ్న. ఇటీవల యోగాకు రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక రంగులను రుద్దుతూ విపరీతంగా ప్రచారం చేస్తున్నారు.రోజురోజుకు యోగా సాధనం చేసే వారి కన్నా ప్రచారకులే ఎక్కువయ్యారు. జిమ్‌ల్లో చేసే వ్యాయామం, రన్నింగ్, వాకింగ్, ఆటల కన్నా యోగాను అద్భుత వ్యాయామంగా పోలుస్తున్నారు. యోగాలో ఒక ప్రక్రియగా గుర్తింపు పొందిన ప్రాణాయామంలో ఊపిరిని చాలా సేపు బిగియ పట్టడం వల్ల కార్బన్ డైయాక్సైడ్ ఎక్కువసేపు శరీరంలో ఉండిపోయి, సరిపడా ఆక్సిజన్ మెదడుకు అందక కొంచెం మత్తుగాను, నిస్సత్తుగాను అనిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం మనం పేల్చే గాలిలోని ఆక్సిజన్‌లో 20 శాతంపైగా మెదడు ఉపయోగించుకుంటుంది. ఊపిరి బిగపట్టడం వల్ల మెదడుకు కావలసినంత ఆక్సిజన్ అందక మరో లోకంలో తేలిపోతున్న భావన కలుగుతుంది. దాని వల్ల చిత్తభ్రాంతులు కలుగుతాయి. దాన్నే ఆత్మజ్ఞాన సాధన, మోక్షానికి చేరుకోవడంగా భావిస్తారు. మరి ఇప్పుడు యోగా ఆధ్యాత్మిక మార్గంగా భావించాలా? ఆరోగ్య మార్గమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. శ్వాస మీద ధ్యాసతో తరచు ప్రాణాయామం చేయడం వల్ల మెదడుకు హాని జరిగే ప్రమాదం కూడా ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక్కడ యోగాను తప్పుపట్టడం లేదు. కానీ ప్రజల్లో దీనికి సంబంధం లేని అనేక ఆరోగ్య లాభాలను ప్రచారం చేస్తూ తప్పు దోవ పట్టిస్తున్నారు. ఇప్పటి వరకు ఏ పరిశోధన కూడా యోగాతో మానవునికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చెప్పలేదు.ఈ క్రమంలో ఆధునిక వైద్యశాస్త్రానికి అంతుచిక్కని వ్యాధులు సైతం యోగా ద్వారా తగ్గుతాయని యోగా గురువులు ప్రచారం చేయడం సరికాదు. మన సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, యోగా , న్యాచురోపతి, యునాని, సిద్ధ, హోమియోపతి వంటి వాటిపై ఇంకా అధ్యయనాలు జరగాలి. యోగా, ధ్యానం మన ఒత్తిడి, ఆందోళనకు కొంత ఉపశమన సాధనంగానే చూడాలి తప్ప, చికిత్స సాధనంగా చూడవద్దు. మానవ జీవనశైలిలో నడకే ఆరోగ్యాన్ని మంచిదని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించింది. ప్రతి రోజు ఉదయం చేసే చిన్నపాటి వ్యాయామాలే మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ప్రజలు గుర్తించాలి. వీటిని జీవనశైలిలో భాగం చేసుకోవాలి. ఇదే నిజమైన ఆరోగ్య సైన్స్.

# ఒలింపిక్స్‌లో యోగాను చేర్చాలి : చంద్రబాబు



**విశాఖపట్నం జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విశాఖపట్నం - యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించడమే కాకుండా.. వివిధ దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. సెప్టెంబర్‌లో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కానుండడం ఆనందంగా ఉందన్నారు. యోగాను ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్ క్రీడలలో చేర్చేలా ప్రధాని మోడీ చొరవ చూపాలని కోరుకుంటున్నానన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖ సాగర తీరంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోదీ పాల్గొన్న ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ . ప్రధానమంత్రి దార్శనికత, గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహించడం వల్ల, యోగా ఇప్పుడు ఉద్యమంగా మారిందన్నారు. చరిత్ర సృష్టించాలన్నా.. రికార్డులు బ్రేక్ చేయాలన్నా ప్రధాని మోడీకే సాధ్యమని కొనియాడారు. యోగా మన జీవితంలో భాగం కావాలన్న సీఎం చంద్రబాబు.. ప్రజలు ప్రతిరోజూ ఒక గంట యోగా కోసం సమయం కేటాయించాలని సూచించారు. డిజిటల్ ప్రపంచంలో క్రమశిక్షణ, సృజనాత్మకత వంటి అంశాలు పెంచుకోవడం చాలా అవసరమన్నారు. దీనికి కూడా యోగా ఉపకరిస్తుందన్నారు. యోగా సాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి మార్గం చూపుతుందని ముఖ్యమంత్రి అన్నారు. "దేశం, ప్రాంతం, మతం, భాషతో సంబంధం లేకుండా యోగాకు ఆమోదం లభించింది. శరీరం, మనస్సు, ఆత్మలను కలిపేందుకు యోగానే మార్గం. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుంది. ఒత్తిడిని అధిగమించవచ్చు, రోగనిరోధక శక్తిని



పెంపొందించుకోవచ్చు." అని చంద్రబాబు తెలిపారు. యోగా అంతర్జాతీయ స్థాయికి చేరడానికి ప్రధాని నరేంద్ర మోడీ కారణమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని కల్పించి, విశాఖకు వచ్చి యోగా డేలో పాల్గొన్న ప్రధానమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.




# 27న కృష్ణా బోర్డు భేటీ

**హైదరాబాద్ జూన్ 03 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వానాకాలం (ఖరీఫ్) నీటి కేటాయింపులు చేయాల్సిన నేపథ్యంలో ఈ నెల 27న కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులకు కెఆర్ఎంబి సమాచారం పంపింది. రెండు రాష్ట్రాల్లోని ఖరీఫ్ సాగు పనులు ఊపందుకున్నాయి. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సాగునీటి అవసరాలు, నీటి లభ్యత, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేటాయింపులు చేయనున్నట్టు సమాచారం.




# తండ్రికి తగ్గ తనయుడివి..

## లోకేష్‌కు ప్రధాని ప్రశంసలు..

**విశాఖపట్నం జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విశాఖపట్నం %-% ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ సందర్భంగా.. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నేడు విశాఖ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. 3.01 లక్షల మంది ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ నేపథ్యంలో నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేష్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని కొనియాడారు ప్రధాని మోదీ . ఇదే సమయంలో.. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం.. ఈ ఏడాది విశాఖలో యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన నారా లోకేష్ విశాఖలో యోగాంధ్ర నిర్వహణపై సంతోషం



వ్యక్తం చేశారు. ఆంధ్రుల కోరికలను ప్రధాని నెరవేరుస్తున్నారని.. ఆయనకు గిన్నిస్ రికార్డు కానుక ఇవ్వాలని యోగాంధ్ర నిర్వహించినట్లు తెలిపారు. ఆశించిన దానికంటే ఎక్కువ మంది యోగాంధ్రకు వచ్చారని లోకేష్ అన్నారు. ప్రజల్లో వచ్చిన చైతన్యం వల్లే యోగాంధ్ర ఈ స్థాయిలో విజయవంతం అయ్యిందని.. ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారని అన్నారు. ఏర్పాట్లన్నీ పకడ్బందీగా చేయడం వల్లే.. ఈ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసిందని అన్నారు.. ప్రధాని వ్యాఖ్యలు తనపై మరింత బాధ్యతలను పెంచాయని.. యోగాంధ్ర కార్యక్రమం ఆంధ్రుల విజయ అని లోకేష్ పేర్కొన్నారు. ఇదే సమయంలో%ూ% పరిపాలనా సౌలభ్యం కోసం రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేశామని చెప్పిన లోకేష్.. అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరిస్తామని.. దక్షిణ భారత్ లో ఉన్నతమైన ఐటీ హబ్ గా విశాఖను తీర్చిదిద్దుతామని అన్నారు. విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# ప్రపంచ శాంతికి యోగ దిక్సూచి ప్రధాని మోడీ

నా కర్తవ్యం అని భారతీయ సంస్కృతి నేర్పిందని ప్రపంచంలో ఏదో ఒక సమస్యను ఎప్పుడూ ఎదుర్కొంటూ ఉంటుంది.ఇలాంటి పరిస్థితులలోనే యోగ శాంతికి తోడ్పడుతుందని తెలిపారు. మోదీ.యోగ మనలో మానవత్వాన్ని పెంచుతుంది. వ్యక్తిగత క్రమశిక్షణకు చాలా అద్భుతంగా ఉపయోగపడుతుంది అంటూ వెల్లడించారు.నేను అనే వాటి నుంచి మనం అనే భావనకు తీసుకువెళ్లే ఒక ఆయుధమే యోగ.ప్రపంచానికి పెద్ద సమస్యగా మారినటువంటిదే ఒబేసిటీ.. మనం తీసుకునే ఆహారంలో నూనె పదార్థాలు 10 శాతం తగ్గించాలి యోగాను ప్రతిరోజు ఉదయం తప్పకుండా ఒక ఉద్యమంలో చేస్తే అందరి ఆరోగ్యం కూడా బాగుంటుంది అంటూ వెల్లడించారు. విశాఖపట్నం సాగర్ తీరంలో 11వ అంతర్జాతీయయోగా దినోత్సవం చాలా గ్రాండ్ గా జరిగింది. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 28 కిలోమీటర్ల వరకు సుమారుగా ఐదు లక్షల మందితో యోగాసనాలు వేశారు.

# విశాఖ సాగర తీరంలో చారిత్రాత్మక ఘట్టం

చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించింది. విశాఖ సిగలో సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్న వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొనడంతో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా విశాఖ వైపు చూసింది. పదేళ్ళుగా ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం ఒక ఎత్తు అయితే 11వ కార్యక్రమం రాష్ట్రంలో అందునా విశాఖ లో జరుపుకోవడం, చరిత్ర సృష్టించడం విశేషం.

**ఏకంగా 3.2లక్షల మందితో గిన్నీస్ రికార్డు...**

లక్షా 50 వేల మంది తో సూరత్ పేరిట ఉన్న రికార్డును విశాఖ 3.2 లక్షల మంది తో అధిగమించి
గిన్నీస్ రికార్డు లో చోటు సంపాదించింది. సాక్షాత్తు దేశ ప్రధాని ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాలు పంచుకోవడం విశేషం. విశాఖ నగరంలోని రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు సుమారు 26 కిలోమీటర్ల విస్తీర్ణంలో లక్షలాది మంది సాధకులు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. దేశ ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామీణ రైతులు, మహిళలు, కార్మికులు ముఖ్యంగా చిన్నారులు ఈ చారిత్రాత్మక ఘట్టంలో పాలు పంచుకున్నారు.

## శారీరక- మానసిక ఆరోగ్యానికి.. మార్గం యోగా..

పాల్గొన్నారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్లు చేపట్టాం. విశాఖపట్నంలో ఒకే ప్రదేశంలో 3 లక్షల మందికి పైగా పాల్గొన్నారు. 1.70 కోట్ల మందికి ధృవపత్రాలు జారీ చేశాం. శుక్రవారం 22,122 మంది గిరిజన విద్యార్థులు ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి గిన్నిస్ రికార్డు సాధించడం మనకు గర్వకారణం." అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఒలింపిక్స్ లో యోగాను చేర్చేలా ప్రధాని చొరవ చూపాలి**

"యోగాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించడమే కాకుండా.. వివిధ దేశాల్లో యోగాను ఆచరిస్తున్నారు. సెప్టెంబర్‌లో యోగా సూపర్ లీగ్ ప్రారంభం కానుండడం ఆనందంగా ఉంది. యోగాను ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు, ఒలింపిక్ క్రీడలలో చేర్చేలా ప్రధాని మోదీ చొరవ చూపాలని కోరుకుంటున్నాను. ప్రధానమంత్రి దార్శనికత, గత పదేళ్లుగా యోగాను ప్రోత్సహించడం వల్ల, యోగా ఇప్పుడు ఉద్యమంగా మారింది. చరిత్ర సృష్టించాలన్నా.. రికార్డులు బ్రేక్ చేయాలన్నా ప్రధాని మోదీకే సాధ్యం. యోగా మన జీవితంలో భాగం కావాలి. ప్రజలు ప్రతిరోజూ ఒక గంట యోగా కోసం సమయం కేటాయించాలి. వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో క్రమశిక్షణ, సృజనాత్మకత వంటి అంశాలు పెంచుకోవడం చాలా అవసరం. దీనికి యోగా ఉపకరిస్తుంది. వ్యాయామంగానే కాకుండా.. ఓ శక్తివంతమైన సాధనంగా యోగాను ఆచరిద్దాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**విజన్ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 %ౙ% వన్ ఎర్త్ - వన్ హెల్త్**

యోగా వల్ల సంతోషకరమైన సమాజం ఏర్పడుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా "విజన్ స్వర్ణ ఆంధ్ర ఏ 2047 ప్రణాళికను అనుసరించి అభివృద్ధి, సంక్షేమాలను సాధించడంతో పాటు హెల్తీ వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దడమే లక్ష్యం. ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం వల్లే యోగా, ప్రకృతి చికిత్స, ఆయుర్వేదం, గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ భారత్, ప్రకృతి వ్యవసాయం వంటి వాటి పునరుద్ధరణ సాధ్యమైంది. మోదీ విజన్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడడానికి మార్గం సుగమమైంది. వన్ ఎర్త్ - వన్ హెల్త్ స్ఫూర్తిని బలోపేతం చేయడానికి కలిసి పనిచేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఏపీలో నెల రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాల గురించి సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఇక్కడికి వచ్చిన వారితో పాటు.. యోగాడేలో పాల్గొన్న వారంతా చారిత్రాత్మకమైన కార్యక్రమంలో పాల్గొన్నట్టే. తెలుగు ప్రజలు 30 రోజుల పాటు ఒక దీక్షలా, ఒక ఉద్యమంలా యోగా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. సత్తా చాటారు. యోగాంధ్ర కార్యక్రమం ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ ఉద్యమాన్ని ఆచరించి, జీవన విధానంగా మార్చుకుని అందర్లో చైతన్యం తీసుకువస్తూ...తెలుగు జాతి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను." అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోదీని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలంకారీ శాలువాతో సన్మానించి.. లక్ష్మీ నరసింహస్వామి జ్ఞాపికను అందచేశారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
అమలాపురం
జూన్ 22,
ఆదివారం 2025


# ఒత్తిడిని జయిస్తేనే విజయం సాధిస్తాం : పవన్ కల్యాణ్







**విశాఖపట్నం జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**


యోగా విశిష్టతను రుగ్వేదం చెబితే, మోదీ విశ్వవ్యాప్తంగా యోగాను ప్రోత్సహించారని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. విశాఖ సాగరతీరంలో ఉదయ భానుడిని స్తుతిస్తూ . తన ప్రసంగం ప్రారంభించిన పవన్ ఇంటర్నేషనల్ యోగా డే భారతావనికి దక్కిన గొప్ప గౌరవంగా పేర్కొన్నారు. యోగాను అందించిన ఆదియోగి, పతంజలికి నమస్కారాలు తెలియజేశారు. యోగా సాధకులు ఒత్తిడిని జయించి విజయం సాధిస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాకు ప్రాధాన్యం దక్కండంలో ప్రధానమంత్రి మోడీదే కీలకపాత్ర అంటూ ప్రశంసించారు.

**పోస్టల్ స్టాంపు విడుదల**


అంతకు ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోస్టల్ స్టాంపులను ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సహా పలువురు నేతలు కలిసి విడుదల చేశారు.

**రికార్డులే.. రికార్డులు..**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్టణం వేదికగా ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2025 కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించింది. ఒకే స్ట్రెచ్‌లో మూడు లక్షల 20వేల మందికిపైగా యోగా చేయడం ప్రపంచంలోనే రికార్డు. దీంతోపాటు 25వేల మంది గిరిజన విద్యార్థులు శుక్రవారం ఒకేచోట చేసిన సూర్య నమస్కారాలకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కింది. ఈ మేరకు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు ధ్రువపత్రాలను అందజేశారు.











































డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

ఆదివారం 22 జూన్ 2025

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం-ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం, జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



శ్వాసపై ధ్యాసతో సుసంపన్న ఆరోగ్యానికి బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువ చేసే ఉద్దేశంతో ముఖ్య మంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్య క్రమాలను విజయవంతంగా నిర్వహించారని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ పేర్కొన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం వేడుకలలో భాగంగా ఆయన కిమ్స్ వైద్య కళాశాలలో జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కామన్ ప్రోటోకాల్ యోగాసనాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వర్షం పడి ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ అధికారులు, ప్రజలు 5వేల మంది పాల్గొని నిలబడి యోగాసనాలు వేస్తూ ప్రక్రియను విజ యవంతం చేయడం ఎంతో గర్వకారణమన్నారు. రోజు వారీగా ఒక్కొక్క ఇతివృత్తంతో యోగా కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా దిగ్విజయంగా నిర్వహించారన్నారు. యావత్ ప్రపంచానికే యోగా నేర్పిన విశ్వ గురువు భారతదేశమన్నారు. మానవాళికి మానసిక శారీరక సౌభాగ్యాన్ని ప్రసాదించే శక్తివంతమైన దివ్య ఔషధం యోగా అన్నారు. రోజు వారి ఇతివృత్తాలతో రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్ ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఈ థీమ్ యోగాను నిర్వహించినట్లు తెలిపారు. వాడపల్లి, దాక్షారామం, అంతర్వేది దేవాలయాలలోని అంతర్వేది బీచ్ ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి యోగా ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించడం జరిగిందని, ప్రజలు తమ జీవనశైలిలో యోగాను భాగం చేసుకొని జీవితాంతం అభ్యసించేలా కృషి జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ద్వారా నెలరోజుల పాటు చైతన్య కార్యక్రమాలు ప్రజలు ఆచరించేలా వివిధ రకాలుగా నిర్వహించిందన్నారు. యోగాభ్యసనతో శారీరక, మానసిక ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు అభ్యసన వేయించడం జరిగిందన్నారు. నిపుణులు రూపొందించిన 45 నిమిషాల నిడివితో ఉన్న కామన్ యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాసనాలు నేర్పించడం జరిగిందన్నారు. యోగాను ప్రతి వర్గానికి చేరువ చేయడంలో సమిష్టి భాగస్వామ్యంతో అందరం కలిసి యోగాంధ్రను విజయవంతం చేశారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిషా%శీ%తి ప్రసంగిస్తూ యోగా డేను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా యోగా గొప్పతనాన్ని ప్రజలందరికీ వివరించి అన్ని వర్గాల ప్రజలు జీవితంలో యోగా అంతర్భాగం చేసుకోవాలన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించే దిశగా ఈ ఏడాది ఏపీలో యోగా డేను నిర్వహించాలన్న ప్రధాని ఆకాంక్షల మేరకు విశాఖపట్నం ఆర్కే బీచ్ లో ఐదు లక్షల మందితో కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ జీవనశైలిలో భాగం చేసుకోవాలని శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేలా జూన్ 21 తర్వాత 9వ తరగతి చదువుతున్న పిల్లలకి పాఠ్యాంశాల్లో యోగాను అంతర్భాగం చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. యోగా ద్వారా మానసిక, శారీరక ఆనందం కలుగుతుందన్నారు. ఆరోగ్యంగా జీవించడంలో కంటే మించిన సంపద లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. సాంస్కృతిక వారసత్వ సంపద అయిన యోగ సాధనను ప్రపంచానికి చాటి చెప్పడంలో ప్రధాని సఫలీకృతులు అయ్యారన్నారు. శరీరంలో ఉన్న అన్ని వ్యవస్థలకు నూతన ఉత్తేజా న్ని ఇచ్చే శక్తి యోగాసనాలకు ఉందని, ఒత్తిడి లేని జీవితంలో అడుగుపెట్టనివ్వకుండా యోగాసనాలు రక్షణ కవచల్లాగా పని చేస్తాయన్నారు. తొలుత యోగాసనాలు వేయించి యోగ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. యోగా మాస ఉత్సవాలు దిగ్విజయంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్య వైద్య కళాశాల ఫౌండర్ చైతన్య రాజు, మెట్ల రమణబాబు, డిఆర్ఓ రాజకుమారి, ఏవో కాశీ విశ్వేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ఓ దుర్గారావు, డీఈవో సలీం భాష, డ్వామా పిడి మధుసూదన్, యోగ మాస్టర్ వెంకటేశ్వరరావు, ఆయుష్ వైద్య అధికారిణి డాక్టర్ విజయ్ కుమారి, జిల్లా స్థాయి అధికారులు, మెడికల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉచిత హెూమియోపతి శిబిరం.

**-ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమం.**







**రావులపాలెం, జూన్ 21: (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెం లోని స్థానిక బ్రహ్మకుమారి సేవా కేంద్రంలో ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని బ్రహ్మకుమారి భవాని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే ధ్యానం, యోగాసనాలను దైనందిన జీవన శైలిలో భాగం చేసుకోవాలి అని సూచించారు. గత ఏడాది కాలంగా స్థానిక బ్రహ్మకుమారి ఆశ్రమంలో ఉచిత హెూమియోపతి వైద్య సేవలు ప్రతి నెల అందిస్తున్నట్టు ఆమె తెలిపారు. నేటి సమాజంలో ఆలోచనా విధానాల్లో వచ్చిన మార్పులు అనారోగ్యాలకు దారి తీస్తున్నాయని పేర్కొన్నారు. శ్వాసపై దృష్టి కేంద్రీకరించి ధ్యానం, యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది అని ఆమె వివరించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు యోగా ప్రాధాన్యతను ప్రతిబింబించే నృత్య ప్రదర్శన నిర్వహించగా, ఇది ఆహుతులను ఆకట్టుకుంది. బ్రహ్మకుమారి కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రావులపాలెంలో ఘనంగా యోగా దినోత్సవం.








**రావులపాలెం: జూన్ 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని రావులపాలెం గ్రామపంచాయతీ, సిఆర్సి యోగ మిత్ర మండలి సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. పోతంశెట్టి రామిరెడ్డి పార్కు వద్ద శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, ఉద్యోగులతో పాటు వందలాదిమంది పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటల నుండి యోగాసనాలు వేసారు. అలాగే ఈ యోగా విశిష్టతను ఆర్ఎస్ఎస్ జిల్లా జాయింట్ సెక్రటరీ, యోగా వక్త డి.రామ్మోహనరావు వివరించారు. ప్రభుత్వం రూపొందించిన పత్రంతో పంచాయతీ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ యోగాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన ఈ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను ఎంపీడీవో ఇ.మహేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి కాకి నాగేశ్వరరావులు వివరించారు. ఈ వేదికపై పలువురు చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు అందర్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యోగా మిత్ర మండలి సభ్యులు గొలుగూరి మునిరెడ్డి, కుడుపూడి శ్రీనివాసరావు, విక్టరీ వెంకటరెడ్డి, గుత్తుల పట్టాభి రామారావు, నల్లమిల్లి వీర రాఘవరెడ్డి, గునిశెట్టి నాగేంద్రరావు, మోటూరు సూర్య ప్రకాష్ రావు, నందం సత్యనారాయణ, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, యోగ ఇన్చార్జ్ డాక్టర్ ఎస్కె హసీనా, పలు శాఖల ఉద్యోగులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నీరు మీరు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్కులోనే ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమం అనంతరం సిఆర్సి యోగా మిత్ర మండలి వారు ఏర్పాటు చేసిన అమృత ఆహారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ఆత్రేయపురంలో ఘనంగా యోగా దినోత్సవం.



**ఆత్రేయపురం, జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆత్రేయపురం మండలంలోని అన్ని గ్రామాల్లో యోగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానికంగా వివిధ సచివాలయాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సిబ్బంది, యువత భారీగా పాల్గొన్నారు.ముఖ్యంగా ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఉదయం 6 గంటల నుండి నిర్వహించిన యోగా కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పి.ఎస్. రాజు, మండల ప్రత్యేక అధికారి ఎం.వి. రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకటరామన్, తహసిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే కాకుండా, జీవితాన్ని సజీవంగా, స్థిరంగా ఉంచే సాధన అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగా దినోత్సవాన్ని కొనసాగిస్తూ ప్రజల్లో ఆరోగ్యవేతర చైతన్యం పెంచేందుకు చేసిన కృషిని వారు గుర్తు చేశారు. వేదికపై చిన్నారులు చేసిన యోగాసన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో కూడా యోగా కార్యక్రమాలు నిర్వహించారు. కట్టుంగ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నీరు మీరూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం







**కాట్రేనికోన, జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 11వ "యోగాంధ్ర" కార్యక్రమం కాట్రేనికోన మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కాట్రేనికోన జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో శనివారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగాసనాలు నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలు కార్యాలయాలలో యోగంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగాతో మానసికంగా,శారీరకంగా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎస్.వెంకటాచలం, మండల విద్యాశాఖ అధికారి ఎం. వెంకటరమణ, మాజీ రాష్ట్ర మత్స్య శాఖ కార్పొరేషన్ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, ఎంపీపీ కోలాటి సత్యవతి సత్యం, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, దత్తుడు, మాదే యోగేశ్వరి,విత్తనాల వెంకటరమణ, గుబ్బల చంద్ర రావు, కె.వి.సత్యనారాయణ, గ్రంథి నానాజీ,సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, చంటి, సూరిబాబు,ప్రసాద్, మోర్త శ్రీనివాస వర్మ, సెక్రటరీ జెవివి సత్యనారాయణ,హై స్కూల్ విద్యార్థులు,ఉపాధి హామీ కూలీలు,సచివాలయ సిబ్బంది,రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ జర్నలిస్టుకు ఎన్టీఆర్ అభిమానుల ఆర్థిక సాయం.




**రావులపాలెం, జూన్ 21 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జర్నలిస్ట్ ఆకుల లొవరాజును రావులపాలెం టౌన్ వైడ్ ఎన్టీఆర్ అభిమానులు శనివారం పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వారు, కుటుంబానికి ధైర్యం చెప్పి రూ.16,500 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక బాధ్యతతో పాటు మానవతా విలువలను పాటించడం ప్రతి అభిమాని కర్తవ్యం అన్నారు. సంఘంలో అందరి సహకారంతో ఈ సహాయం చేయగలిగామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ వైడ్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు పంపన సతీష్, జనసేన యువ నాయకులు అంబటి కిషోర్, కుసుమే సురేష్, మట్టపర్తి మణికంఠ, కడలి నరసింహ, పాటి సాయికృష్ణ, శీలం నాని, మానే తిరుపతి గౌడ్, గంధం వెంకటేష్, దొంగ సందీప్, అప్పారీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టీ.సీ ఏ.సీ బస్సుల్లో టికెట్ ఛార్జీల రాయితీ

**అమలాపురం, జూన్ 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి):**




అమలాపురం డిపో నుండి హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నములకు నడుపబడుచున్న ఏసి బస్సులు అమరావతి, నైట్ రైడర్, ఇంద్ర సర్వీసుల్లో ప్రయాణికులకు టికెట్ చార్జీలో 10% నుండి 20% వరకు రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్.టి.పి. రాఘవ కుమార్ తెలిపారు. అమలాపురం డిపో నుండి హైదరాబాదుకు నడుపుతున్న ఏ.సి. బస్సులైన అమరావతి, నైట్ రైడర్ సర్వీసులలో ప్రయాణ చార్జీలో 20% రాయితీ, అమలాపురం డిపో నుండి వయా రావులపాలెం మీదుగా శంషాబాదుకు ఆపరేట్ చేస్తున్న ఇంద్ర సర్వీసులో (సర్వీసు నం: 2562 %ు%2563) ప్రయాణ చార్జీలో 15% రాయితీ, అమలపురం నుండి విజయవాడ, విశాఖపట్నం రూటులలో నడుపుతున్న ఇంద్ర ఏ.సి. సర్వీసులలో ప్రయాణ చార్జీలో 10% రాయితీ కల్పిస్తున్నామని వివరించారు, ఈ అవకాశం 26-6-2025 నుండి 24-7-2025 వరకు అమలులో ఉంటుందని, కాబట్టి ప్రయాణికులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని రాఘవ కుమార్ కోరారు.

# పశ్చిమలో పండుగ వాతావరణంలో జరిగిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.




**భీమవరం: జూన్ 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పశ్చిమలో పండుగ వాతావరణంలో జరిగిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు.భీమవరంలో 8 వేల మందితో కనువిందు చేసిన యోగ అబ్యాసన కార్యక్రమం.విశాలమైన 8 ఎకరాల మైదానంలో పచ్చని చెట్లు మధ్య ఆహ్లాదకరంగా జరిగిన యోగాభ్యాసనాలు.విశాఖలో ప్రధానమంత్రి పాల్గొన్న యోగా కార్యక్రమాన్ని అనుసరిస్తూ యోగా అభ్యసనాలు కొనసాగిన తీరు అత్యద్భుతం.అందరినీ ఆకట్టుకున్న క్రమశిక్షణతో జరిగిన యోగా అభ్యాసన కార్యక్రమం.పశ్చిమగోదావరి జిల్లా అంతట 8 లక్షల మందితో 4,835 ప్రదేశాల్లో యోగ నిర్వహణ.... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ పేరెడే గ్రౌండ్స్ లో వేలాది మంది యోగాభ్యాసనలో పాల్గొనడం పండుగ వాతావరణం తలపించిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన యోగ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, పట్టణ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు సుమారు 8 వేల మంది పాల్గొని విశాఖలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పాల్గొన్న యోగా కార్యక్రమాన్ని అనుసరిస్తూ యోగా అభ్యసనాలు కొనసాగిన తీరు అత్యద్భుతం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆకాంక్ష మేరకు ముఖ్యమంత్రి సూచన మేరకు గత నెల రోజులుగా జిల్లా వ్యాప్తంగా యోగ అభ్యసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించు కోవడం జరిగిందన్నారు. ఈరోజు 8 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటివరకు నేర్చుకున్న యోగ అభ్యాసన నిలిపివేయకుండా ప్రతిరోజు యోగాభ్యాసం చేసి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. నెల రోజులు పాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు, జిల్లా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేసారని కితాబిచ్చారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా 4,835 లొకేషన్స్ లో సుమారు 8 లక్షల మందితో విజయవంతంగా యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు యోగా చేయాలని, తద్వారా శారీరిక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి వీలవుతుం దన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యులు పాకా నారాయణ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన భారతదేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ యోగాకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. . ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత మన దేశంలో ఉన్నారని వారందరినీ ఆరోగ్యవంతులను చేయడం ద్వారా ఆరోగ్య భారత్ గా తీర్చిదిద్దాలనేదే మోడీ ఆశయం అన్నారు. ప్రపంచంలో ఈ రోజున 175 దేశాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ప్రధానమంత్రి ఆశయం మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగాభ్యాసన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా పశ్చిమగోదావరి జిల్లాలో గత నెల రోజుల నుండి నిరంతరాయంగా యోగ అభ్యసన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్లను రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అభినందించారు. అనంతరం గత నెల రోజులుగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో నిర్వహించిన యోగ పోటీల్లో జిల్లాస్థాయిలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డిఓ కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డ్వామ పీడీ డా. కే సి హెచ్ అప్పారావు, జిల్లా టూరిజం అధికారి ఎ.వి అప్పారావు, డీఈవో ఇ.నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు పాల్గొన్నారు

# ఏలూరు జిల్లాలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం

**-జిల్లావ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో 11వ ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహణ -ఏలూరు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యే లు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్, జేసీ పి . ధాత్రిరెడ్డి**









**ఏలూరు, జూన్ 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఏలూరు సర్ సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రధాన వేదిక గా నిర్వహిస్తున్న యోగా కార్య క్రమంనకు ముఖ్య అతిథులు గా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు విచ్చేయగా..వీరితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డి ఆర్ ఓ వి.విశ్వేశ్వర రావు, ఇడా చైర్మన్ పెద్దిబోయిన వాణి శివప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం లో జరుగు తున్న యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గౌ. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌ.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గార్లు యోగా విశిష్టత, దైనందిక జీవితం లో యోగా ప్రాముఖ్యత సంబంధిత అంశాలపై చేసిన ప్రసంగాలను వర్చువల్ విధానం లో జిల్లా కలెక్టర్,జడ్పీ చైర్మన్ ,ఏలూరు శాసన సభ్యులు, దెందులూరు ఎమ్మెల్యే,మేయర్, జెసి తదితరులు తిలకించారు. అనంతరం యోగా గురువులు యోగా విశిష్టతను వివరిస్తూ.. యోగాసనాల ప్రాముఖ్యత ను వివరిస్తూ యోగాను నేర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసినసాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున విద్యార్థిని, విద్యార్థులు మహిళలు, యువత,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మే, 21వ తేదీ నుండి జూన్, 21 వరకు జిల్లావ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు విజవంతంగా నిర్వహించుకున్నామన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ కలెక్టర్ అభినందించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 5,617 ప్రాంతాలలో యోగా అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా లో ప్రధాన వేదికగా ఏలూరు సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించుకున్నామన్నారు. దీంతోపాటు ఏలూరు నగరంలోని ఇండోర్ స్టేడియం ,అల్లూరి సీతారామరాజు స్టేడియం లల్లో నిర్వహించిన యోగా కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందన్నారు. ఈ యోగా మాసోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో యోగా కార్యక్రమాల నిర్వహించుకున్నామన్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 9 లక్షల 59 వేల 635 మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వారందరినీ ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అందరి జీవన విధానంలో యోగా ఒక భాగం కావాలన్నారు. నేడు ప్రపంచానికి యోగా ఒక మార్గదర్శక శక్తిగా మారిందన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. ఈ రోజు గిన్నిస్ బుక్ రికార్డ్ నెలకొల్పడంలో ముఖ్యమంత్రి అంకితభావానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్లకు పైగా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారన్నారు. యోగా కార్యక్రమం ద్వారా మరోసారి ఆంధ్రప్రదేశ్ ను ప్రపంచానికి ముఖ్యమంత్రి చాటిచెప్పారన్నారు. యోగా మూలంగా క్రమశిక్షణ నెలకొంటుందన్నారు. నెలరోజులపాటు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములైన ఏలూరు ప్రజలకు జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే చంటి అభినందనలు తెలుపుతూ ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేసారని అభినందించారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలను అనుసరించి నెలరోజులపాటు రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా ఒక ఉద్యమంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించుకున్నామన్నారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. యోగా ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతీ ఒక్కరిని ఆయన అభినందించారు కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డా.ప్రసాదరావు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, మునిసిపల్ కమీషనర్ భానుప్రతాప్, డీఈ ఓ వెంకటలక్ష్మమ్మ, సర్వశిక్షా అభియాన్ ఏ పి సి పంకజ్ కుమార్, ఆర్. ఎం.ఆర్., మేతర అజయ్, ఆయుష్ శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మి శారద, పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రెడ్ కార్పెట్ జ్యూయలరి ప్రదర్శన ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం జూన్ 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం ఆనంద ఇన్ పంక్షన్ హాల్లో మూడు రోజులపాటు జరిగే రెడ్ కార్పెట్ జ్యూయలరి ప్రదర్శనను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) శనివారం ప్రారంభించారు. ఆకర్షణీయమైన ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేయడం అభినందనీయమని, మహిళలు బంగారు ఆభరణాలను ఎంతో ఇష్టంగా దరిస్తారని, బంగారు ఆభరణాలలో ఎన్నో రకాల డిజైన్లు, నమూనాలు లభిస్తాయని, ప్రతిఒక్కరి అభిరుచికి తగ్గట్టుగా ఎంచుకోవచ్చునని అన్నారు. రెడ్ కార్పెట్ జ్యూయలరి నిర్వాహకులు ఆర్ కె నాయుడు, శైలజ రామ్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ వరకు భీమవరంలో ఈ ఆభరణాల ప్రదర్శన అందుబాటులో ఉంటుందన్నారు. అన్ని రకాల ఆభరణాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, భూషణం, చల్లా రాము, కొప్పినిడి బాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్. కె వృద్ధాశ్రమంలో కామ్రేడ్ తారక్ నాథ్ వర్ధంతి వేడుకలు.

**వృద్ధాశ్రమానికి సామాగ్రి అందజేత ఎస్. బి. ఐ యూనియన్...**





**అమలాపురం,జూన్ 21(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఎస్.బి.ఐ యూనియన్ నాయకులు కామ్రేడ్ తారక్ నాథ్ 21వ వర్ధంతి పురస్కరించుకుని వృద్ధాశ్రమంలో 20 మంది వృద్ధులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ నాయకులు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు.దివంగత నేత తారక్నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమలాపురం ఎస్. కె. ఓల్డ్ ఏజ్ హొమ్ వృద్ధాశ్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్ చారిటీ ప్రోగ్రాం లో కామ్రేడ్ రీజనల్ సెక్రటరీ వై గణేష్ అధ్యక్షతనలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమలాపురం రీజినల్ మేనేజర్ అశోక్ నాగరాజన్ చీఫ్ గెస్ట్ గా హాజరై ఓల్డ్ ఏజ్ ఓం లో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు కావాల్సిన వాటర్ టిన్నులు, బీరువా వృద్ధులకు అవసరమైన కొంత సామాగ్రిని ఓల్డ్ ఏజ్ హెూం నిర్వాహకరాలు ఎస్. కె. సూర్యకళకు అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజాన్ మాట్లాడుతూ కామ్రేడ్ తారక్ నాథ్ వర్ధంతి రోజున ఇటువంటి సేవకార్యక్రమాలు నిర్వహించడం చాలా ఇచ్చిందన్నారు. గణేష్ మాట్లాడుతూ రీసెంట్ పరిధిలో ఉన్న కామ్రేడ్ లందరూ ఈ సేవా కార్యక్రమానికి చేయూత ఇచ్చారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఓల్డ్ ఏజ్ హొమ్ నిర్వాహకురాలు సూర్యకళ మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాన్ని తారకనాథ్ వర్ధంతి సందర్భంగా నిర్వహించినందుకు రీజనల్ మేనేజర్ నాగరాజన్, గణేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ కామ్రేడ్ డి ఎస్ ఎన్ రాజు, లోకల్ సెక్రటరీలు, మహిళా కామ్రేడ్స్ అధిక సంఖ్యలో పాల్గొని వృద్ధులపై మానవతా దాతృత్వం చాటుకున్నారు.

## బృందావనం పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు







**ఏలూరు, జూన్ 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అంతర్జాతీయ యోగా దినోత్సవము సందర్భంగా జి హెచ్ బి బృందావనం పార్క్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం బృందావనం పార్క్ ఆవరణలో ఉదయం 6:30 నిలల నుండి 7-30 నిమిషాల వరకు వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో యోగా గురువు ఎం శ్రీకాంత్ ఆధ్వర్యంలో యోగా క్లాసు నిర్వహించడం జరిగినది. ఈ యోగా సభ్యులతో పాటు అసోసియేషన్ అధ్యక్షులు మామిళ్ళ. రాఘువీంద్రరావు, కార్యదర్శి తెర మరకా భుజంగ రావు కోశాధికారి మాడా మల్లిఖార్జునరావు, మరియు మిగతా కార్యవర్గ సభ్యులు మరియు పెద్దలు ఐఎంఆర్ మోహనరావు మధుబాబు అధ్యక్షులు మరకాశివయ్య మరియు వాకర్స్ సభ్యులు పాల్గొనడం జరిగినది. అనంతరం టిఫిన్ ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కోనే సీతారామారావు

**ఏలూరు, జూన్ 21,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏలూరు బార్ అసోసియేషన్ కిశుక్రవారం నాడు జరిగిన ఎన్నికల్లో కొనే సీతారామారావు ప్యానల్ ఘన విజయం సాధించింది,బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ గా కొనే సీతారామారావు ను ఎన్నికల అడ్ హాక్ కమిటీ శనివారం రాత్రి అధికారికం గా ప్రకటించింది,శుక్రవారం ఏలూరు బార్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో అబ్బినేని విజయ్ కుమార్,కొనే సీతారామారావు ప్యానల్ పోటీపడ్డాయి,ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది,చివరకు విజయం కొనే సీతారామరావు నే వరించింది. ,కౌంటింగ్ కూడా పూర్తి పోలీస్ బందోబస్త్ మధ్య సాగింది,కొనే సీతారామారావు ప్యానల్ విజయం సాధించడం తో కొనే వర్గీయులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి, కోనే సీతారామారావు 170 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్ గా నిస్సంకర కృష్ణారావు 225 ఓట్లు అదేవిధంగా జనరల్ సెక్రటరీ నోముల రాముడు 150 ఓట్లు జాయింట్ సెక్రటరీ ఇబ్రహీం షరీఫ్ కు 90 ఓట్లు కోశాధికారి గండికోట సీతారామరాజుకు 159 ఓట్లు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా జీ విజయభాస్కర్ కు 32 ఓట్లు లైబ్రరీ సెక్రటరీ కే కృష్ణ కిషోర్ కు 50 కోట్లు అంతేకాకుండా లేడీ రిప్రజెంటేటివ్ గా ఈ కనకదుర్గ భవాని కి 8 ఓట్ల మెజార్టీతో మొత్తం మీద సీతారామారావు పానెల్ విజయం సాధించింది. ఈ సందర్భంగా శనివారం మధ్యాహ్నం సీతారామరావు బార్ అసోసియేషన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు కోనే సీతారామారావు ప్యానల్ బృందాన్ని అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సీతారామరావు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం లాయర్లకున్న ఇబ్బందులను తొలగించేందుకు వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. అంతేకాకుండా జిల్లా కోర్టు ప్రాంగణంలో అందరికీ టాయిలెట్ సౌకర్యం ఉండే విధంగా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే లాయర్లకు భోజనం సదుపాయాలు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. జూనియర్ లాయర్లు కు ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా సీరియల్ న్యాయవాదులు సలహాలు తీసుకొని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనకున్న పరిమితిలో కోర్టు ప్రాంగణంలోనూ జూనియర్ లాయర్లకు అందరికీ తగు న్యాయం చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని అధ్యక్షులు కొనే సీతారామారావు తెలియజేశారు.

## అన్నిదానాల కెల్లా విద్యాదానం ఎంతో గొప్పది

**- పేద విద్యార్థులకు లక్ష 50 వేల పుస్తకాలను అందించడం గొప్ప విశేషం.. ఎమ్మెల్యే అంజిబాబు**



**భీమవరం జూన్ 21, తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అన్నిదానాల కెల్లా విద్యాదానం ఎంతో గొప్పదని, మూడు జిల్లాలోని పేద విద్యార్థులకు లక్ష 50 వేల పుస్తకాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష 50 వేల నోటు పుస్తకాలను విద్యార్థులకు అందించే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుకోవాలని, చదువుకునే విద్యార్థులను సమాజం గుర్తుందని, నేడు దాతలకు కొదవలేదని దాతలందిస్తున్న సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రాజ్ ట్రస్ట్ విద్యకు, వైద్యానికి పేదవారికి పింఛన్లు, మహిళలు ఉచిత కుట్టు మిషన్లు అందిస్తూ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్వితీయమని అన్నారు. రాజ్ ట్రస్ట్ అధ్యక్షులు గంటా రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందిస్తున్నామని, ఈ ఏడాది ఉభయ గోదావరి జిల్లాలతోపాటు కృష్ణ జిల్లాలోని మున్సిపల్ పాఠశాలలోని విద్యార్థులకు లక్ష 50 వేల పుస్తకాలను అందిస్తున్నామని అన్నారు. 20 రోజుల్లోగా పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, జనసేన నాయకులు బ్యాంక్ బాబీ, కొప్పినిడి శ్రీనివాస్, రెడ్డి సత్తిబాబు, యర్రంశెట్టి రాజేష్, తూటారపు రామేష్, మీసాల జయరాజ్, వర్రె శ్రీనివాస్, సంతోష్, సుంకర దాసు, ఎండి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## పోలవరంలో ఘనంగా యోగాంధ్ర



పోలవరం, జూన్ 21 (తెలుగు రాష్ట్రం విలేకరి): పోలవరం మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యానికి మించిన సంపద ఈ భూమిపై మరోకటి లేదని పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సజని అన్నారు. మెరుగుపరచాలన సదుద్దేశంతో మన ప్రభుత్వాలు అంతర్జాతీయ, యోగా, కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేశాయన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం అనంతరం ఆమె పాత్రికేయులతో మాట్లాడారు. దీనిలో భాగంగా ఈనెల రెండవ తేదీ నుండి 21 తేదీ వరకు ప్రతిరోజు విద్యార్థులతో యోగాలో వివిధ ఆసనాలు వేయించామన్నారు. అంతేగాక శరీర ఆరోగ్యాన్ని కి జ్ఞాపక శక్తికి చురుకుదనానికి యోగ చేసే మేలులు గురించి విద్యార్థులకు తెలియజేశామన్నారు. ఇంత ప్రాధాన్యత ఉన్న ఈ విద్యకు ప్రతి కళాశాలలో ప్రవేశపెట్టి విద్యార్థులకు అలవాటు చేయాలని, దీనివలన భావితరాలలో అనారోగ్య రుగ్మతలు ఉండవని వ్యాఖ్యానించారు. ఈ నెల రెండు వ తేదీ నుండి 17 తేదీ వరకు ఉదయకాలంలో 18, 19 తేదీల్లో సాయంత్రం కాలంలోనూ 20, 21 తేదీల్లో ఉదయం 7 గంటల నుండి యోగ బ్యాసం చేశామన్నారు ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విజయకుమార్, ప్రకాశరావు, కాసులు, నాగరాజు, భవాని, శ్రీదేవి, రామలక్ష్మి, సుజాత, కార్యాలయ రికార్డు అసిస్టెంట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు



పోలవరం, జూన్ 21(తెలుగు రాష్ట్రం విలేకరి) : పట్టిసీమ సుదర్శన కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలవరం తాళ్లపూడి గోపాలపురం మండలాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో కాలినడకన వచ్చి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీదేవి భూదేవి గరుత్మంతుడు పంచముఖ ఆంజనేయుడు శ్రీకృష్ణుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ మహిళలు పులిహార చక్కర పొంగలి ప్రసాదాలు వితరణ చేశారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శంకరమంచి వెంకటరామ శర్మ మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శనివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణాలు విధిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన గూడెం శ్రీ దత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు సామూహిక వెంకటేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ర్యాలీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి శనివారం దత్త వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామి వ్రతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాత పోలవరం అలివేలుమంగా పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో బోడిగూడెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## ఆర్టీసీ డిపోలో యోగా దినోత్సవం



జగ్గయ్యపేట, జూన్ 21 (తెలుగురాష్ట్రం విలేకరి): ఆర్టీసీ డిపో ఆవరణలో డిపో మేనేజర్ ఎం. రఘురాం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు ఆర్టీసీ సిబ్బందితో యోగాసనాలు, ధ్యానం చేయించారు. యోగాసనాలు, ధ్యానం మనిషికి జ్ఞానాన్ని పెంపొందిస్తాయని, ప్రతిరోజు యోగాసనాలు సాధన చేసి శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు అని న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ ఎం రఘురాం యోగాసనాలు చేయించిన న్యాయవాది ఆరేపల్లి వెంకటేశ్వర్లు కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం రజిని, సీనియర్ సిబ్బంది బి వి రావు, నాగేశ్వరరావు, ఆనంద్, చిలక నాగేశ్వరరావు, పుట్ట బత్తిన తిరుమల, కే.అరుణ, టీ.మేరీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



జగ్గయ్యపేట, జూన్ 21 (తెలుగురాష్ట్రం విలేకరి): 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో మార్కెట్ యార్డు నందు జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, విద్యార్థిని, విద్యార్థులు పోలీస్, రెవిన్యూ, తదితర డిపార్ట్మెంట్ వారు, యోగ గురువులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ శారీరక, మానసిక సమతుల్యత కోసం ప్రపంచానికి భారతదేశం ప్రసాదించిన వరం యోగా అని యోగాను సాధన చేద్దాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందామని అన్నారు. యోగా అనేది శారీరకంగా మనోబలాన్ని పెంపొందించే విశిష్టమైన సాధన. ప్రతి ఒక్కరు రోజు కనీసం 30 నిమిషాలు యోగా ని ఆచరిస్తే, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించవచ్చు. ప్రభుత్వం ఆరోగ్య భారత్ నిర్మాణం దిశగా యోగా వంటి కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది. యువతలో మనో నిబ్బరాన్ని, ఒత్తిడిని తగ్గించే మార్గం యోగయే. ప్రతి ఒక్కరు యోగాని దినచర్యలో భాగం చేసుకోవాలి" అని పెద్దలు పేర్కొన్నారు.

## యోగాంధ్రలో ఎస్టీ సెల్, ఐటీడీపీ అధ్యక్షులు



ఎటపాక, జూన్ 21(తెలుగు రాష్ట్రం విలేఖరి): ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర-2025 రికార్డు సృష్టించింది 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖ వేదికగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించింది. 3.01 లక్షల మంది ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక ఐటీడీపీ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కనితి మధుబాబు పాల్గొన్నారు .గతంలో సూరత్లో నిర్వహించిన యోగా రికార్డును (1.47 లక్షల మంది) ఇది అధిగమించింది. విశాఖ నగరంలోని రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు లక్షల మంది ఒకే మార్గంలో యోగాసనాలు వేసి రికార్డు సృష్టించారు.

## యోగాంధ్రలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు



యర్రగొండపాలెం, జూన్ 21 (తెలుగురాష్ట్రం విలేకరి) 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాఠశాల సిబ్బంది టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జులై 12న ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ..

### -మాజీ ఎంపీ జివి హర్షకుమార్ వెల్లడి-రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్



రాజమహేంద్రవరం జూన్ 21(తెలుగు రాష్ట్రం విలేకరి) : పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ బహిరంగ సభను జూల్కె 12వ తేదీన రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీ జివి హర్షకుమార్ వెల్లడిరచారు. ఈ సభ నేపథ్యంలో కాకినాడకు చెందిన ఇజ్రాయేలు అనే వ్యక్తి రూపొందించిన ప్రచార సాంగ్ను హర్షకుమార్ శనివారం స్థానిక రాజీవ్ గాంధీ విద్యాసంస్థల ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో విడుదల చేసారు. ప్రగడాల చనిపోయిన విధానంపై చాలా మంది ఇది హత్యే అని పాటలు...కవితలు రాస్తున్నారని తెలిపారు. పోలీసులు దొంగ సీసీ ఫుటేజ్ లు పెట్టీ... తాగుబోతు పేరుతో ఆయన వ్యక్తిత్వానికి భంగం కలిగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈరోజు వరకు కూడా పోస్టుమార్టం రిపోర్ట్.. అటాప్సి రిపోర్ట్ రిలీజ్ చేయకుండా నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. గతంలో బహిరంగ సభను జరగకుండా నోటీసులతో ఆపించేశారని మళ్లీ సభ నిర్వహించడానికి హైకోర్టును ఆశ్రయించామని వివరించారు. జూల్కె 12వ తేదీన ప్రవీణ్ ప్రగడాల బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. రీ పోస్టుమార్టంతో పాటు ప్రవీణ్ ప్రగడాల మరణాన్ని కచ్చితంగా ఒక రిటైర్డ్ జడ్జితో విచారణ జరగాలని హైకోర్టులో పబ్లిక్ లిటిగేషన్ పిటిషన్ వేశానని, ప్రజలు ఇది హత్య అనుకుంటే నేషనల్ అప్రెస్డ్ క్లాస్ ట్రస్ట్ (ఎన్ఓసి) ద్వారా 98491 97923 నెంబర్ కి 10 రూపాయల చొప్పున పంపించాలి అని విజ్ఞప్తి చేసారు. అన్ని చర్చిల్లో ప్రత్యేకంగా స్కానర్తో పాటు, మా మనుషులకు కూడా పెడతామని పేర్కొన్నారు. కేసు విచారణ హర్షకుమార్ ఇంట్రెస్ట్ కాదని, ప్రజల ఇంట్రెస్ట్ అని దీని ద్వారా వచ్చిన ఫలితాన్ని కోర్టుకు విన్నవిస్తామన్నారు. కూటమి అధికారంలోకి వస్తే తల్లికి వందనం పథకం కింద ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు 15 వేలు ఇస్తామన్నారు.. అదికూడా ఒక సంవత్సరం పూర్తయ్యాక 13 వేలు మాత్రమే వేస్తున్నారని దుయ్యబట్టారు. గతంలో జగన్ అమ్మఒడి పేరుతో అమలు చేసిన విధంగా కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఎవరికైనా పూర్తిగా పదిహేను వేలు ఎకౌంట్లో పడితే.. వాళ్లు ప్రూఫ్స్ తో వస్తే నేనే క్యాష్ ప్రైజ్ కింద 15 వేలు ఇస్తానని వెల్లడిరచారు. సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్కటి అమలు కాలేదని, నిరుద్యోగ భృతి 3 వేలు, మూడు గ్యాస్ సిలిండర్లు, 20 వేలు రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల ఖాతాల్లో నెలకు 1500 ఇలా ఏదీ నేరవేర్చలేదని విమర్శించారు. పోలవరం పూర్తి కాకుండా 81 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టును చేపట్టడం ఎంత వరకు సమంజసమని, కమీషన్లు దండుకోవడానికి ఈ కొత్త ప్రాజెక్టు అంటూ ఆరోపించారు. ధనుష్ కుబేర సినిమా తరహాలో ఓఎన్జిసిసి కేజీ బేసిన్ లో కూడా దొంగలు పడ్డారని సుమారు 19 వేల కోట్ల విలువైన గ్యాస్ నిక్షేపాలను అంబానీ సంస్థ దోచుకుని పోయిందని దీనిపై ఇంతవరకు ఆ కంపెనీకి శిక్ష వేయడానికి కూడా ప్రయత్నించకపోవడం దారుణమన్నారు. చట్టంలో ఉన్న లొసుగుల్ని అడ్డుపెట్టుకుని చేసిన ఈ దురాగతాన్ని, దోపిడిని ప్రజలు గ్రహించాలని హర్షకుమార్ కోరారు. సమావేశంలో ఆయన తనయుడు జివి శ్రీరాజ్, సాల్మన్ రాజు, రాయుడు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నన్నయలో నెల రోజుల యోగాంధ్రాను విజయవంతం చేసాం

### -18662 మంది యోగాంధ్ర రిజిస్ట్రేషన్ తో మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ కైవసం -యోగాంధ్రతో నన్నయ వర్సిటీకి రెండు రికార్డ్స్ -భారతీయ యోగాసనాలను ప్రపంచ అనుసరిస్తుంది -వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ



రాజమహేంద్రవరం జూన్ 21(తెలుగు రాష్ట్రం విలేకరి) : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నెల రోజులు యోగాంధ్ర ప్రోగ్రామ్స్ ను విజయవంతంగా నిర్వహించామని, విశ్వవిద్యాలయం పరిధిలో రికార్డు స్థాయిలో 18662 మంది విద్యార్థులు యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, దీనికి ఫలితంగా మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ దక్కిందని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి, నన్నయ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన యోగాంధ్ర ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించామని, నన్నయ విశ్వవిద్యాలయంలో మే 21 నుండి జూన్ 21 వరకు వివిధ యోగా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ప్రజలందరూ ఆరోగ్యంగా, శాంతియుతంగా ఉండాలని యోగ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, ప్రతి ఒక్కరూ యోగా చేసే విధంగా చర్యలు తీసుకోవడం ఆనందదాయకమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లో యోగాంధ్ర పేరుతో నెల రోజుల పాటు యోగా కార్యక్రమాలు నిర్వహించి యోగాను నిత్యజీవనంలోనికి తీసుకువచ్చేందుకు దోహదపడ్డారని చెప్పారు. యోగ పై అవగాహన కల్పించాలని సంకల్పించుకుని రోజు యోగ సాధన చేస్తే ప్రజల ఆరోగ్యం, తద్వారా సమాజం బాగుపడుతుందని తెలిపారు. నన్నయ కుటుంబం అంతా యోగాంధ్రలో భాగస్వామ్యం కావడం ద్వారా 18662 మంది విద్యార్థులు యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేయించుకొని మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ ను నేడు దక్కించుకున్నామని చెప్పారు. యోగాంధ్ర ద్వారా నన్నయ కుటుంబానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. యోగాతో కలిగే ప్రయోజనాలను తెలియజేసి, ప్రతిరోజు యోగా చేయాలని సూచించారు. నన్నయలో యోగాంధ్ర ప్రోగ్రామ్ ను విజయవంతంగా చేయడంలో సహకరించిన శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం యోగా గురువులను అభినందించారు. తరువాత యోగా గురువులు ప్రోటోకల్ ప్రకారం వివిధ యోగాసనాలను వెయించారు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు యోగాసనాలు వేసి యోగా ప్రయోజనాలు తెలసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ పి.విజయనిర్మల మరియు విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# కెప్టెన్‌గా తొలి టెస్ట్‌లోనే సెంచరీ చేసిన ఐదో ప్లేయర్‌గా గిల్!

**ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభాన్ని సాధించింది. శుబ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ సెంచరీలు సాధించారు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు 3 వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసింది. గిల్ కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన ఐదో భారత కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు.**



ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా శుక్రవారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో యంగ్ టీమిండియా అద్భుతమైన స్టార్ట్ అందుకుంది. తొలి రోజే ఇద్దరు భారత బ్యాటర్లు సెంచరీతో చెలరేగారు. రోజంతా కలిసి ఇంగ్లాండ్ కేవలం 3 వికెట్లు మాత్రమే పడగొట్టింది. అయితే.. ఈ మ్యాచ్‌లో సెంచరీతో గిల్ సూపర్ రికార్డ్ సాధించాడు.

శుక్రవారం టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్సీ అరంగేట్రంలోనే సెంచరీ చేసిన ఐదవ భారత కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ నిలిచాడు. అయితే గిల్ కంటే ముందు మరో నలుగురు భారత ఆటగాళ్లు ఈ ఘటన సాధించారు. మరీ నాలుగురు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..

ఇంగ్లండ్‌తో లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌లో ఓపెనర్ యశస్వి జైస్వాల్ తో పాటు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సెంచరీతో చెలరేగాడు. ఇలా కెప్టెన్‌గా తొలి టెస్ట్‌లోనే సెంచరీతో చేసిన ఐదో భారత ఆటగాడిగా గిల్ కొత్త చరిత్ర లిఖించాడు. అయితే గిల్ కంటే ముందు విజయ్ హజారే, సునీల్ గవాస్కర్, దిలీప్ వెంగ్‌సర్కార్, విరాట్ కోహ్లీలు ఈ ఘనత సాధించారు. 1951లో విజయ్ హజారే ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లో 164 పరుగులు నాటౌట్‌గా నిలిచాడు. ఆ తర్వాత 1976లో సునీల్ గవాస్కర్ న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్‌గా 116 పరుగులు సాధించాడు. 1987లో దిలీప్ వెంగ్ సర్కార్ వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగులు చేశాడు. ఇక టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ 2014లో కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ మ్యాచ్ ఆడుతూ.. ఆస్ట్రేలియాపై 115 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు.

ఇక ఇంగ్లాండ్‌తో తొలి రోజు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. తొలి రోజు గిల్ అజేయ సెంచరీ, జైస్వాల్ 101 పరుగులు, రిషబ్ పంత్ అజేయ అర్ధ సెంచరీతో భారత్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 85 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ తరఫున బెన్ స్టోక్స్ (2/43), బ్రైడాన్ కార్స్ (1/70) మాత్రమే వికెట్లు పడగొట్టారు.

# బ్రాడ్‌మన్ రికార్డు బద్దలుకొట్టిన యశస్వి జైస్వాల్!



ఇంగ్లాండ్, భారత్ ల మధ్య లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో మొదటి టెస్ట్ మ్యాచ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. మొదట బ్యాటింగ్ ఆరంభించిన భారత్ తొలిరోజు ఆటముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 359 పరుగులు సాధించి, తిరుగులేని స్థితిలో నిలిచింది. శుభ్‌మన్ గిల్ (127లి), రిషభ్‌పంత్ (65లి) నాటౌట్‌గా ఉన్నారు.
ఓపెనర్‌గా వచ్చి సెంచరీ బాదిన యశస్వి జైస్వాల్.. బ్రాడ్‌మన్ రికార్డ్‌ను బద్దలుకొట్టాడు. జైస్వాల్ ఇప్పటివరకు ఇంగ్లండ్‌తో ఆడిన 10 ఇన్నింగ్స్‌ల్లో 90.33 యావరేజ్‌తో 813 పరుగులు సాధించాడు. దీంతో అతడు.. డాన్ బ్రాడ్‌మన్‌ను ఇంగ్లాండ్‌పై యావరేజ్ విషయంలో (మినిమం 500 పరుగులు) అధిగమించాడు.
బ్రాడ్‌మన్.. ఇంగ్లిష్ టీమ్‌పై 63 ఇన్నింగ్స్‌ల్లో 89.78 సగటుతో 5,028 పరుగులు చేశాడు. ఈ క్రమంలో ఇంగ్లాండ్ టీమ్ మీద 90 ప్లస్ యావరేజ్ కలిగిఉన్న ఏకైక బ్యాటర్‌గా యశస్వి జైస్వాల్ నిలిచాడు.
అలాగే ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా కెప్టెన్.. శుభ్‌మన్ గిల్ 2000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన గిల్ 175 బంతుల్లో 127 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 1 సిక్స్ ఉన్నాయి. అలాగే వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ 3000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. అతడు 102 బంతుల్లో 65 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ఇందులో 6 ఫోర్లు, 2 సిక్స్‌లున్నాయి. గిల్, పంత్ వీరిద్దరూ కలిసి మొదటిరోజు ఆట ముగిసే సమయానికి, నాలుగో వికెట్‌కు 198 బంతుల్లో 138 పరుగులు జోడించారు.
అలాగే టీమ్‌ఇండియా మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఇంగ్లాండ్ మీద గత అత్యధిక ఓపెనింగ్ స్కోర్‌ను అధిగమించింది. 2022లో ఎడ్జ్‌బాస్టన్‌లో ఏడు వికెట్ల నష్టానికి 338 పరుగులు చేసింది. ప్రస్తుతం తొలిరోజు మూడు వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసి తన గత రికార్డును మెరుగుపర్చుకుంది. ఓవరాల్‌గా ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడు సౌతాఫ్రికా జట్టు 2003లో ఓవెల్ వేదికగా ఆటలో తొలి రోజు అత్యధికంగా నాలుగు వికెట్ల నష్టానికి 362 పరుగులు చేసింది.

# పంత్ పవర్ ఫుల్ షాట్‌కు బెన్ స్టోక్స్ రియాక్షన్ అదుర్స్..

**భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ మరోసారి తనదైన శైలిలో మెరిశాడు. లీడ్స్‌లో జరుగుతున్న తొలి టెస్టులో బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో పంత్ బాదిన ఒక భారీ షాట్, ఇంగ్లాండ్ బౌలర్లను, ముఖ్యంగా కెప్టెన్ బెన్ స్టోక్స్‌ను నిశ్చేష్టులను చేసింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు పంత్ ధైర్యాన్ని, స్టోక్స్ ప్రతిచర్యను విశేషంగా ప్రశంసిస్తున్నారు.**




తొలి రోజు ఆటలో భారత్ బ్యాటర్లు అదరగొట్టారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సెంచరీలు సాధించి జట్టుకు భారీ పునాది వేశారు. అనంతరం క్రీజులోకి వచ్చిన రిషబ్ పంత్ తనదైన శైలిలో దూకుడుగా ఆడాడు. ముఖ్యంగా, బెన్ స్టోక్స్ వేసిన ఒక ఓవర్లో, జైస్వాల్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన పంత్, ఎదుర్కొన్న రెండో బంతినే బౌలర్ తలపై నుంచి భారీ బౌండరీకి తరలించాడు. ఈ షాట్‌కు బెన్ స్టోక్స్ షాక్ తిన్నట్లు కనిపించాడు. అతని ముఖంలో నమ్మలేనితనం, ఆశ్చర్యం కలగలిసిన వెలకట్టలేని భావాలు స్పష్టంగా కనిపించాయి. ఆ తర్వాత స్టోక్స్ నవ్వుకుంటూ పంత్ దగ్గరకు రావడం కూడా కెమెరాల్లో రికార్డైంది. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయ్యి, నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంది. "పంత్ ఏం గుండెరా బాబు!" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

టెస్ట్ క్రికెట్‌లో సహజంగా ఆటగాళ్లు చివరి ఓవర్లలో జాగ్రత్తగా ఆడతారు. కానీ పంత్, తనదైన దూకుడుతో ఆఖరి ఓవర్లో క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో ఒక భారీ సిక్సర్ బాది అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ షాట్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌కు వచ్చిన పంత్‌కు కేఎల్ రాహుల్ రెండు చేతులు జోడించి నమస్కరించడం కూడా వైరల్ అయింది. ఇది పంత్ ఆట తీరుకు, అతని ధైర్యానికి నిదర్శనమని అభిమానులు పేర్కొంటున్నారు.

ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లతో అతను తన బ్యాటింగ్ పరాక్రమాన్ని చూపించాడు. టెస్ట్ క్రికెట్‌లో 3000 పరుగులు పూర్తి చేసుకున్న నాలుగో భారత వికెట్ కీపర్-బ్యాటర్‌గా పంత్ చరిత్ర సృష్టించాడు. అతని దూకుడు, అనూహ్యమైన షాట్లతో పంత్ టెస్ట్ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఇంగ్లాండ్ బౌలర్ల నుంచి వెలకట్టలేని ప్రతిచర్యలు పొందడం ద్వారా, పంత్ మరోసారి తన "ఎంటర్‌టైనర్" అనే పేరును నిరూపించుకున్నాడు.

# పంత్ ఎంట్రీతో రెండు చేతులెత్తి దండం పెట్టిన కేఎల్ రాహుల్..


**ఈ మ్యాచ్‌లో భారత్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 359/3 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉంది. శుభమన్ గిల్, రిషబ్ పంత్ రెండో రోజు ఆటను కొనసాగించనున్నారు. ఈ ఇద్దరి ప్రదర్శనపైనే మ్యాచ్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.**

భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య లీడ్స్‌లో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆట ముగిసిన తర్వాత భారత డ్రెస్సింగ్ రూమ్‌లో చోటు చేసుకున్న ఒక దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచిన రిషబ్ పంత్, శుభమన్ గిల్‌లకు జట్టు సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సమయంలో, సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ ముందు చేతులు జోడించి, వినయంగా తల వంచి నమస్కరించడం అందరి దృష్టినీ ఆకర్షించింది.

లీడ్స్ టెస్ట్ మొదటి రోజు ఆటలో భారత యువ కెప్టెన్ శుభమన్ గిల్ (127 నాటౌట్), వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ (65 నాటౌట్) అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టును పటిష్ట స్థితిలో నిలబెట్టారు. ముఖ్యంగా, పంత్ తన దూకుడుతో పాటు పరిణతితో కూడిన ఆటను ప్రదర్శించాడు. అతను క్రీజులోకి వచ్చిన తర్వాత ఆట గతిని మార్చి, ఇంగ్లాండ్ బౌలర్లపై ఆధిపత్యం చెలాయించాడు.

ఆసీస్ దూల తీర్చుతోన్న ఆ శాపం.. హ్యాట్రిక్ ఐసీసీ ట్రోఫీలు మిస్





తొలిరోజు ఆట ముగిసిన తర్వాత శుభమన్ గిల్, రిషబ్ పంత్ డ్రెస్సింగ్ రూమ్‌లోకి తిరిగి వస్తుండగా, సహచర ఆటగాళ్లు వారిని ఉత్సాహంగా అభినందించారు. ఈ క్రమంలో, కేఎల్ రాహుల్, డ్రెస్సింగ్ రూమ్ ప్రవేశ ద్వారం వద్ద నిలబడి, పంత్‌కు చేతులు జోడించి, తలవంచి గౌరవం చూపించాడు. పంత్ ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్‌కు ఇది కేఎల్ రాహుల్ ప్రశంసగా భావిస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతూ, అభిమానులను ఆకట్టుకుంటోంది. కేఎల్ రాహుల్ చేసిన ఈ వినయపూర్వకమైన చర్యపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇది జట్టులో ఆటగాళ్ల మధ్య ఉన్న సత్సంబంధాలకు నిదర్శనమని కొందరు అభిప్రాయపడుతున్నారు.

### చివరి ఓవర్‌లో అద్భుతాలు..

చివరి సెషన్‌లో పంత్ వచ్చి ఆట ఊపును మార్చాడు. వేగంగా పరుగులు చేశాడు. పంత్ 91 బంతుల్లో 65 పరుగులు చేశాడు. అందులో రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. రాహుల్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను 78 బంతుల్లో 42 పరుగులు చేసి మొదటి వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో భారత్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 359/3 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉంది. శుభమన్ గిల్, రిషబ్ పంత్ రెండో రోజు ఆటను కొనసాగించనున్నారు. ఈ ఇద్దరి ప్రదర్శనపైనే మ్యాచ్ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# ఆయన పక్కనుంటే ఎవరికీ మరో ఆప్షన్ ఉండదు




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో రష్మిక హీరోయిన్ గా నటించిన సినిమా కుబేర. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్ తో హిట్ దిశగా దూసుకెళ్తుంది. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ కుబేర మంచి పేరును తెచ్చిపెట్టింది. అందులో భాగంగానే కుబేరలో సమీరా పాత్రలో నటించిన రష్మికకు కూడా మంచి ప్రశంసలొస్తున్నాయి.కుబేర సినిమాలో తన పాత్రకు వస్తున్న ప్రశంసలకు రష్మిక ఇప్పుడు గాల్లో తేలిపోతుంది. ఈ విషయాన్ని స్వయంగా తానే తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కుబేర సినిమాలో తన పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోందని, శేఖర్ కమ్ముల గారి వల్లే సమీరా క్యారెక్టర్ అంత బాగా పండిందని, తాను కేవలం ఆయన చెప్పింది చెప్పినట్టు మాత్రమే చేశానని చెప్పుకొచ్చింది.శేఖర్ కమ్ములకు సినిమాపై ఉండే ప్యాషన్ స్క్రీన్ పై కనిపిస్తూ ఉంటుందని, ఆ ప్యాషన్ చూసే ఆయనతో వర్క్ చేయాలని ఎంతో కాలంగా అనుకుంటున్నానని, కుబేరతో తనకు ఆ ఛాన్స్ వచ్చిందని, శేఖర్ కమ్ముల తనకెంతో ఫ్రీడమ్ ఇచ్చారని అందుకే ఆయన చెప్పినట్టు చేయగలిగానని, సమీరా పాత్రకు వచ్చే ప్రశంసలన్నీ ఆయనకే దక్కాలన్నట్టు రష్మిక శేఖర్ కమ్ముల గురించి రాసుకొచ్చింది.గొప్ప నటులతో కలిసి వర్క్ చేస్తున్నప్పుడు మనం మరింత జాగ్రత్త పడాల్సి ఉంటుందని, వారిని అందుకోవాలంటే ది బెస్ట్ ఇవ్వాల్సి ఉంటుందని, ధనుష్ లాంటి గొప్ప నటుడు మన ముందు ఉంటే మనం కూడా అలానే నటించాలని, అది తప్ప వేరే ఆప్షన్ ఉండదని, దేవాతో కలిసి సమీరా క్యారెక్టర్ ను చేయడం ఎంతో ఆనందంగా ఉందని రష్మిక తెలిపింది.అదే పోస్టులో నాగార్జున గురించి కూడా రష్మిక రాసింది. నాగార్జున గారు కుబేరలో చేసిన క్యారెక్టర్, యాక్టింగ్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని, ఆయన నటనను వర్ణించడానికి మాటలు కూడా సరిపోవని, ఓ వ్యక్తిగా, యాక్టర్ గా ఆయన్ను తానెప్పుడూ ఆరాధిస్తూనే ఉంటానని, ఆయన్నుంచి తానెంతో స్ఫూర్తి పొందానని, నాగార్జున ది బెస్ట్ అని రష్మిక తన పోస్టులో రాస్తూ కుబేర టీమ్ ది బెస్ట్ టీమ్ అని, అందరూ అద్భుతంగా వర్క్ చేశారని, కుబేర సినిమాలోని వర్కింగ్ స్టిల్స్ ను పోస్ట్ చేసింది రష్మిక. ఆమె చేసిన ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.



## నివేతా పేతురాజ్

# మానసిక ప్రశాంతతపై సమంత పోస్ట్ వైరల్



టాలీవుడ్ స్టార్ సమంత గత కొన్నాళ్లుగా వివిధ విషయాల్లో వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. గతంలో నాగ చైతన్య- సమంత ప్రేమించి పెళ్లి చేసుకోగా తర్వాత ఇద్దరూ విడిపోయి వేర్వేరుగా ఉంటున్నారు. ఆ తర్వాత చైతన్య, శోభితా ధూళిపాలను పెళ్లి చేసుకోగా, సమంత డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో రిలేషన్‌లో ఉందని, వారిద్దరూ కలిసే ఉంటున్నారని వార్తలొస్తున్నాయి.అయితే సమంత సినిమాలతో బిజీగా ఉన్నా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్ గానే ఉంటుంది. తన గురించి ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను ఫ్యాన్స్ కు అందిస్తూ వారితో రెగ్యులర్ గా టచ్ లో ఉండే సమంత తాజాగా ఇన్‌స్టాలో ఓ మెసేజ్‌ను స్టోరీస్ లో పోస్ట్ చేసింది. తన పోస్ట్ లో సమంత ఇతరుల మాటల్ని పట్టించుకోవద్దని చెప్పింది.జీవితంలో ఏదైనా జరగనీ అన్నట్టు ఉంటే ప్రశాంతత రాదని, ఆ ప్రశాంతత కోసం ఎప్పుడూ సాధన చేస్తూనే ఉండాలని, ప్రశాంతతను ఎంజాయ్ చేయాలి కానీ, దాంతో పోరాడకూడదని, జరిగే దాన్ని జరగనివ్వాలని, నేను చేయాల్సింది అనుకునే బదులు నేను తప్పకుండా చేయాల్సిందే అనేలా మైండ్ ను మార్చుకోవాలని సమంత సూచించింది.మనం పెట్టుకునే లిమిట్స్ అన్నీ మన అత్మగౌరవంలో భాగమేనని, నిశ్చలంగా ఉన్నప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని, మీ శక్తిని తీసుకునే అర్హత ఎవరికీ లేదని, గౌరవానికి ఒత్తిళ్లు ఎప్పుడూ అడ్డు కాకూడదని సమంత తన స్టోరీలో రాసుకొచ్చింది. అయితే సమంత ఉన్నట్టుండి సడెన్ గా మానసిక ప్రశాంతత గురించి ఎందుకు పోస్ట్ పెట్టిందనేది ఎవరికీ తెలియడం లేదు.

# తొలిరోజే రూ.13 కోట్లు రాబట్టిన 'కుబేర'




'కుబేర'కు అదిరిపోయే ఆరంభం: తొలిరోజు రూ.13 కోట్ల వసూళు!విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన భారీ చిత్రం 'కుబేర'బాక్సాఫీస్ వద్ద అదిరిపోయే ఆరంభాన్ని నమోదు చేసింది. శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. సినిమా విడుదలైన తొలిరోజే తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఏకంగా రూ.13 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. ఈ వసూళ్లు సినిమాపై ఉన్న అంచనాలకు, చిత్ర బృందం కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో మొదటి రోజు థియేటర్లు 57.36 శాతం ఆక్యుపెన్సీతో నిండిపోయినట్లు చిత్రయూనిట్ సంతోషంగా ప్రకటించింది. భారీ అంచనాలతో విడుదలైన ఈ సినిమా, ఆ అంచనాలను అందుకుంటూ మొదటి రోజు నుంచే దూకుడు ప్రదర్శిస్తోంది. శేఖర్ కమ్ముల మార్క్ మేకింగ్, ధనుష్ మరియు నాగార్జునల అద్భుత నటన, రష్మిక గ్లామర్ కలయికతో 'కుబేర' ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నట్లు తెలుస్తోంది.'కుబేర' చిత్రం తొలిరోజు సాధించిన వసూళ్లను బట్టి చూస్తే, ఈ వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం మంచి ఓపెనింగ్స్ సాధించిన ఈ చిత్రం శని, ఆదివారాల్లో మరింత మంది ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే అవకాశం ఉంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే శేఖర్ కమ్ముల శైలి ఈ సినిమాకు కలిసొచ్చే అంశం. ధనుష్ నటనకు, నాగార్జున స్టైలిష్ లుక్‌కు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. అలాగే, రష్మిక మందన్న పాత్ర కూడా సినిమాకు బలాన్ని చేకూర్చిందని టాక్. ఈ సినిమాకు మౌత్ టాక్ కూడా పాజిటివ్‌గా ఉండటంతో, వారాంతంలో వసూళ్లు మరింత ఊపందుకుంటాయని భావిస్తున్నారు. మొదటి వారం పూర్తయ్యే సరికి ఈ చిత్రం భారీ వసూళ్లను సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ధనుష్ కెరీర్‌లో రెండో బిగ్గెస్ట్ ఓపెనింగ్‌తొలిరోజు వసూళ్లను బట్టి చూస్తే, 'కుబేర' ధనుష్ కెరీర్‌లో రెండో బిగ్గెస్ట్ ఓపెనింగ్ కలెక్షన్ కావడం విశేషం. ఇది ధనుష్ స్టార్‌డమ్‌కు, ఆయన సినిమాలపై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తికి నిదర్శనం. అంతకుముందు ధనుష్ నటించిన 'రాయన్' చిత్రం తొలిరోజే రూ.15 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు 'కుబేర' రూ.13 కోట్ల నెట్ కలెక్షన్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇది ధనుష్‌కి తెలుగు రాష్ట్రాల్లో కూడా మంచి మార్కెట్ ఉందని నిరూపిస్తోంది. తమిళంలో ఆయనకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగులోనూ నాగార్జున, రష్మిక వంటి స్టార్ల కలయిక ధనుష్ సినిమాకు మరింత ప్లస్ అయ్యింది. శేఖర్ కమ్ముల వంటి దర్శకుడితో కలిసి పనిచేయడం కూడా ఈ సినిమాకు పెద్ద ఎసెట్. 'కుబేర' సినిమా ధనుష్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జులై 24 న విడుదల కానున్న 'హరిహర వీరమల్లు'




'హరిహర వీరమల్లు'విడుదలపై ఉత్కంఠకు తెర: జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల!పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు శుభవార్త! ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' చిత్రం జూలై 24వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించడంతో అభిమానుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. వాస్తవానికి, ఈ భారీ బడ్జెట్ పీరియాడికల్ యాక్షన్ డ్రామా జూన్ 12న విడుదల కావాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు కొత్త విడుదల తేదీ ఖరారు కావడంతో పవన్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రారంభమైనప్పటి నుంచి పలుమార్లు విడుదల వాయిదా పడుతూ వచ్చింది. పవన్ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం, ఇతర షెడ్యూల్స్ వంటి కారణాల వల్ల చిత్రీకరణ ఆలస్యమైంది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో కొంత భాగం చిత్రీకరణ జరుపుకున్న ఈ సినిమా బాధ్యతలను ఆ తర్వాత నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ చేపట్టారు. ఈ చిత్రం కోసం పవన్ కల్యాణ్ పడిన శ్రమ, చూపించిన అంకితభావం అసాధారణం.పవన్ కల్యాణ్ అంకితభావం, త్యాగంపవన్ కల్యాణ్ తన రాజకీయ, వ్యక్తిగత షెడ్యూల్స్ మధ్య కూడా 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం అత్యంత శ్రద్ధ తీసుకున్నారు. సినిమా చిత్రీకరణ ఆలస్యం కావడం, సెట్స్ పై ఎక్కువ కాలం ఉండటంతో నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థిక భారం పడిందని భావించిన పవన్, తాను అడ్వాన్స్ గా తీసుకున్న పారితోషికాన్ని పూర్తిగా వెనక్కి ఇచ్చేసినట్లు సమాచారం. ఇది చిత్ర పరిశ్రమలో అరుదైన, ప్రశంసనీయమైన చర్యగా నిలుస్తుంది. కేవలం పారితోషికం వెనక్కి ఇవ్వడమే కాకుండా, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా సినిమా పనుల కోసం ప్రత్యేక సమయం కేటాయించారు. చిత్ర వర్గాల సమాచారం ప్రకారం, పవన్ రాత్రి 10 గంటలకు డబ్బింగ్ పనులు మొదలుపెట్టి, ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారని తెలుస్తోంది. ఇది ఆయన పని పట్ల చూపించే నిబద్ధతకు నిదర్శనం. ఒక గొప్ప పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో శక్తివంతమైన చారిత్రక యోధుడి పాత్రను పోషిస్తున్న పవన్, ఈ సినిమా కోసం మార్షల్ ఆర్ట్స్ లో ప్రత్యేక శిక్షణ కూడా తీసుకున్నారు. ఈ సినిమాలో వచ్చే 'అసుర హననం' పాటలోని పోరాట సన్నివేశాలను పవన్ కల్యాణే స్వయంగా డిజైన్ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ గతంలో ఒక సందర్భంలో వెల్లడించారు. ఈ వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339